క్లుప్తంగా

ఎక్స్‌గ్రేషియాకు దరఖాస్తు చేసుకోండి

గద్వాల అర్బన్: అసంఘటిత రంగాల్లో పని చేస్తూ 2022 సంవత్సరం మార్చి 31లోపు ఈ-శ్రామ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన, పూర్తి అంగవైకల్యం సంభవించిన కార్మిక కుటుంబాలు ఎక్స్‌గ్రేషియా కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ మహేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 19వ తేదీలోగా జిల్లా కేంద్రంలోని కార్మికశాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారంతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఈ శ్రామ్ కార్డు, ఎఫ్‌ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్టు, వైద్య ధ్రువ పత్రం, నామిని బ్యాంకు వివరాలు అందజేయాలన్నారు.

ఇంటింటికీ రామయ్య అక్షతల పంపిణీ



కేటీదొడ్డి: మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోని సోమవారం అయోధ్య రామయ్య అక్షతలతో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ అక్షతలు అందజేశారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతినగర్: ఈనెల 22న అందరు పండుగ చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ ప్రజలను కోరారు. వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్ రామచంద్రానగర్ కాలనీలో అయోధ్య నుంచి వచ్చిన రాములవారి అక్షతలను గడప గడపకు తిరిగి పంచిపెట్టారు. వడ్డేపల్లి మండలంలోని జూలెకల్‌లో అయోధ్య అక్షతలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామచంద్రానగర్ యువకులు రవి, మహేష్‌లు పాల్గొన్నారు.

మానవపాడు: అయోధ్య రామ మందిర నిర్మాణంకోసం ప్రతి ఇంటికీ అక్షతలు పంపిణీ చేయడానికి సోమవారం మండల కేంద్రంలోని ఆలయంలో సర్పంచ్ హైమావతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు, మహిళల పాల్గొన్నారు.

మండల కేంద్రం నుంచి అయోధ్య రాముని అక్షతలు ఊరేగింపుగా మండలంలోని జల్లాపురం గ్రామానికి తీసుకెళ్లారు. గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని ఇటిక్యాలపాడులో అయోధ్య అక్షతలు ఇంటింటికీ పంపిణీ చేయడానికి భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచు సురవరం లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అర్చకులు వేణుగోపాలయ్య, గంగాధరయ్య, బోయ శ్రీను, నరసింహులు, సత్యన్న గౌడు, పెద్ద మద్దిలేటి పాల్గొన్నారు.

అయిజ: అయోధ్య నుంచి వచ్చిన అక్షతలను మండలంలోని ఉప్పలలో వివిధ పార్టీల, సంఘాల నాయకులు ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం అక్షతలు పంపిణీ చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు తిప్పన్న, వెంకటేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, గోపి ఆచారి, సతీష్, రాజశేఖర్ గౌడ్, బలరాం, వీరబాబు, మల్లన్న, అంజేయులు, లక్ష్మన్న, వినోద్, వీరేష్, అంజి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రారంభం

కేటీదొడ్డి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు శనివారం ముగిశాయి. గ్రామసభలలో ఆయా పథకాల కోసం ప్రజలు దరఖాస్తులు చేశారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 9158 దరఖాస్తులు వచ్చాయి. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఎంపీఓ సయ్యద్‌ఖాన్ పరిశీలించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు.

కేంద్ర పథకాలతో లబ్ధిపొందండి

అయిజ: అన్ని వర్గాల ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అందిస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పులికల్‌లో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, అర్హులైనవారెవరు అనే అంశాలను తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శేఖర్, లక్ష్మణ్, గోపాల్, అన్వేష్, హరి, వినోద్, జనార్దన్ పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

ఉండవెల్లి: మండలంలోని డీ బూడిదపాడు శివారులోని లింగన్‌వాయి దారిలో ఆదివారం రాత్రి చిన్న ఆటోలో చింతల ప్రసాద్ కర్నూల్ నుంచి సొంత గ్రామం లింగన్‌వాయికి వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి ఆటో చెట్టును ఢీకొట్టింది. ఆటోలో ఉన్న అతని తలకు, చెయ్యికి బలమైన గాయాలయ్యాయి. అతన్ని కర్నూల్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

చెన్నిపాడు కుర్రోడికి కరాటేలో బ్లాక్ బెల్ట్

మానవపాడు: మండలంలోని చెన్నిపాడుకు చెందిన అనంతుల నాగ సూరజ్ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాడు. సోమవారం తెలంగాణ రాష్ట్ర కరాటే సమాఖ్య అధ్యక్షులు, సినిమా హీరో సుమన్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో బ్లాక్‌బెల్ట్ అందుకున్నాడు.

నత్తనడకన బడి నిర్మాణం



ఎక్లాస్‌పురంలో పూర్తయిన మన ఊరు -మన బడి పాఠశాల

- మండలంలో 19 పాఠశాలు ఎంపిక
- నిర్మాణానికి రూ.4 కోట్లు విడుదల
- నిర్మాణానికి మూడు నెలలు గడువు



మేడికొండలో నిర్మాణ దశలో ఉన్న పాఠశాల పనులు

అయిజ: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు 'మన ఊరు-మన బడి' పేరుతో నిధులు మంజూరు చేసింది. మండలంలోని మొత్తం 19 పాఠశాలలను మన ఊరు-మన బడి పథకానికి అధికారులు ఎంపిక చేశారు. దానికోసం ప్రభుత్వం సుమారు రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసింది. 2023 జనవరిలో మన ఊరు-మన బడి నిర్మాణం పనులు ప్రారంభించారు.

నత్తనడకన నిర్మాణం పనులు..

మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పాఠశాలల మరమ్మతు పనులు చేపట్టింది. మొత్తం 19 పాఠశాలల్లో ఇప్పటివరకు కేవలం ఎక్లాస్‌పురం, తూంకుంట పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఇంకా 17 పాఠశాలల్లో పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ యేడాది మార్చి నెల ఆఖరికి నిర్మాణం పనులు పూర్తి చేయాలని నిబంధనలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో 75 శాతం పనులు పూర్తయ్యాయి. మరికొన్ని పాఠశాలల్లో 50 శాతం పనులు పూర్తికాగా, ఇంకొన్ని పాఠశాలల్లో 25 శాతం కూడా పూర్తికాలేదు. వచ్చే విద్యా సంవత్సరం పునర్ ప్రారంభానికైనా పనులు పూర్తిచేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎంపికైన పాఠశాలలు...

గ్రామం	పాఠశాలస్థాయి	నిధులు రూ.
ఉత్తనూరు	ఎంపీపీఎస్	4,37,426
ఉత్తనూరు	జడ్పీహెచ్ఎస్	2,24,617
ఎక్లాస్‌పురం	ఎంపీయూపీఎస్	5,08,979
బింగుదొడ్డి	ఎంపీయూపీఎస్	26,44,741
తూంకుంట	ఎంపీయూపీఎస్	5,62,987
యాపదిన్నె	ఎంపీపీఎస్	16,85,458
మేడికొండ	ఎంపీపీఎస్	18,58,559
భూంపురం	ఎంపీపీఎస్	6,03,902
మేడికొండ	జడ్పీహెచ్ఎస్	1,11,02,299
భూంపురం	జడ్పీహెచ్ఎస్	32,80,315
తొత్తినొనిదొడ్డి	ఎంపీయూపీఎస్	11,30,440
తాండ్రపాడు	ఎంపీపీఎస్	9,06,095
చిన్నతాండ్రపాడు	జడ్పీహెచ్ఎస్	16,94,972
ఉప్పల	ఎంపీపీఎస్	12,78,088
ఉప్పల	జడ్పీహెచ్ఎస్	39,50,039
అయిజ	జడ్పీహెచ్ఎస్ బాలురు	5,47,600
అయిజ	జడ్పీహెచ్ఎస్ బాలికలు	12,68,600
అయిజ	ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ	56,14,000
అయిజ	ఎంపీపీఎస్ బాలికలు	11,25,700

పనులు ఆలస్యమవుతున్నాయి



పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించేందుకే గత ప్రభుత్వం చేపట్టిన పనులు ఇప్పటి వరకు కేవలం రెండు పాఠశాలల్లో మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 17 పాఠశాలల్లో నిర్మాణం పనులు పూర్తిచేయాల్సి ఉంది. ఈ యేడాది మార్చి ఆఖరి నాటికి పూర్తిచేయాలని ఆదేశాలు ఉన్నా పనులు చేయడంలో నత్తనడకన కొనసాగుతోంది.

– వినోద్ కుమార్ రెడ్డి, గుడుదొడ్డి

త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నాం..



మన ఊరు-మన బడి నిర్మాణం పనులు గతేడాది మెదటి నెలలో ప్రారంభించారు. ఈ యేడాది మార్చి నాటికి నిర్మాణం పనులు పూర్తికావాల్సి ఉంది. అయితే అనేక పాఠశాల్లో పనులు నిర్మాణ దశలోనే ఉన్నాయి. త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నాం.

– నరసింహ, ఇన్‌చార్జీ ఎంఈఓ.

త్వరగా పూర్తిచేస్తాం..

మండలంలో మొత్తం 19 పాఠశాలల్లో మన ఊరు-మన బడి పనులు చేపట్టాం. అయితే అనేక కారణాల వల్ల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకు రెండు పాఠశాలల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. ఇంకా 17 పాఠశాల్లో నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. మార్చి నెలాఖరికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం.

– లక్ష్మన్న, పంచాయతీరాజ్ ఏఈ

మన సంకల్ప వికసిత్ కార్యక్రమం



మానవపాడు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు గుడ్లు పంపిణీ చేస్తున్న అధికారులు

మానవపాడు: మండలంలోని అమరవాయి, మానవపాడు గ్రామాల్లో సోమవారం ఆరోగ్య సూపర్‌వైజర్ చంద్రన్న, మానవపాడు పంచాయతీ సెక్రటరి మహేష్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలు అయిన బీపీ, షుగర్, ఓటీసీటీ, క్యాన్సర్ 30 ఏళ్లు దాటిన వారు వైద్య పరీక్షలు చేయించుకొని, మందులు వాడాలని తెలిపారు. టీబీ లక్షణాలుంటే 6నెలలు మందులు వాడాలని, పౌష్టికాహారం కోసం వారికి రూ.500 ఇస్తామన్నారు. టీబీ ఉన్నవారికి గుడ్లు, పండు, ఆకుకూరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, ఏఎన్‌ఎం మాబమ్మ, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేయడం నేరం

గద్వాల అర్బన్: వన్‌ఫర్ వన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పూడూరు ఎర్రవల్లిలో కేంద్ర, రాష్ట్ర పథకాలు, పర్యావరణ పరిరక్షణ, బాల్య వివాహాలు, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచు సత్యారెడ్డి మాట్లాడారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ప్లాస్టిక్ వాడరాదని, రాగి, స్టీలు వాడాలని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్, విష్ణు, వెంకటేష్, భీసన్న, వెంకటేశ్వరమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచు సత్యారెడ్డి


కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రాజోళి: జోగుళాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బీ సంతోష్‌ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని తుమ్మిళ్ల లిఫ్టు నుంచి ఆర్‌డీఎస్ ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారత్ మాల ద్వారా ఆరులైన్ల రహదారి వేస్తున్న క్రమంలో భూములు కోల్పోయిన రైతులకు పలు చోట్ల పరిహారం అందలేదని, వారికి వెంటనే పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దస్తగిరి, జెడ్పీటీసీ సుగుణమ్మ, మూగెన్న, ఆర్‌డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, హసన్ పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యం



మల్దకల్‌లో ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్‌ఏఎఫ్ బలగాల కవాతు

మల్దకల్: ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ రీతిరాజ్ ఆదేశాల మేరకు ఆర్‌ఏఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మల్దకల్, బిజ్వారం, మద్దెలబండ గ్రామాల్లో ఆర్‌ఏఎఫ్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రజలలో ఉన్న భయాన్ని తొలగించేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మొ త్తం ఆయా గ్రామాల్లోని పురవీధుల గుండా 60 మంది ఆర్‌ఏఎఫ్ పోలీసులు తిరుగుతూ ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఆర్‌ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కాంబ్లే, వినాయక్ కాశీనాథ్, పోలీసులు పాల్గొన్నారు.

ఆరోగ్య పథకాలపై అవగాహన

అయిజ: వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా మండలంలోని మేడికొండలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రసాయన ఎరువులపై సబ్సిడీ గురించి వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన బీమా ద్వారా సంవత్సరానికి రైతు పంట పెట్టుబడి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 6వేల గురించి తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఉద్యానవన పంటల సాగుకు అందుతున్న రూ. 3వేల సహాయం గురించి తెలిపారు.

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు



ఉండవెల్లి: మండలంలోని తక్కశిల పాఠశాలలో నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాతబడిన ట్యాంకు బదులు నూతన ట్యాంకును ప్రారంభించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు. ప్రాథమికొన్నత పాఠశాలలో తాగునీటి ట్యాంకును టైల్స్‌తో ముస్తాబు చేయించి ట్యాబులు ఏర్పాటు చేయలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియక విద్యార్థులు వాపోతున్నారు.

రేపు నందిధ్వజ శావ మహోత్సవం

మానవపాడు: కాకె చెన్న మల్లప్పస్వామి నందిధ్వజ శావ మహోత్సవం బుధవారం ఉంటుందని, గురువారం సాయంత్రం 6.30 గంటలకు ప్రభ కార్యక్రమం ఉంటుందని గ్రామప్రజలు, భక్తబృందం సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల వివరాలు నమోదు



అయిజ: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో, మున్సిపాలిటీలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను సోమవారం ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. మండలంలో మొత్తం 15,523 దరఖాస్తులు వచ్చాయి. వాటిని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, మీసేవ కార్యాలయాల సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సోమవారం కేవలం 2,700 దరఖాస్తులను మాత్రమే నమోదు చేశారు. మున్సిపాలిటీలో 5వ తేదీ నుంచి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభించారు. 8,871 దరఖాస్తులు వచ్చాయి. వాటిని మున్సిపల్ సిబ్బందితోపాటు మీ సేవ సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు కేవలం 3,800 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారు. ఈప్రక్రియ ఈనెల 17 నాటికి పూర్తి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి.

లెక్చరర్ల సంఘం జిల్లా కార్యవర్గం ఎంపిక

గద్వాలన్యూటౌన్: ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ నాయకులు రామాంజనేయులు గౌడ్, మునిస్వామిలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా నల్లన్న, ఉపాధ్యక్షులుగా శేఖర్, కోశాధికారిగా రవి, మహిళా కార్యదర్శి తులసీ, సలహాదారులుగా నరసింహులు, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా నరేష్, రాజేశ్వర్, రఘువీర్, చలపతిరెడ్డి ఎంపికైనట్లు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



యాపదిన్నెలో బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అయిజ: క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, యువత ప్రతినిత్యం సాధన చేసి క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాపదిన్నెలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. తిక్కవీరేశ్వర స్వామి ఆలయం ముందు నిర్వహిస్తున్న ప్రీమియర్ క్రికెట్ 9వ మ్యాచ్‌ను ప్రారంభించారు. రైతు సంఘం కార్యాలయంలో నాయకులతో మాట్లాడారు. ఆర్డీఎస్ కాల్వకు సాగునీరు రావడంలేదని, నెట్టెంపాడు ప్రాజెక్ట్ నుంచి ఆర్డీఎస్ కాల్వకు లింక్ కెనాల్ ఏర్పాటు చేయాలని రైతులు, రైతు సంఘం కార్యాలయం అభివృద్ధికి తోడ్పడాలని నాయకులు ఎమ్మెల్సీని కోరారు. పులికల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలు పరిష్కరించాలి



ఉండవెల్లిలో ఐద్వా కమిటీలో పాల్గొన్న మహిళలు

ఉండవెల్లి: గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సమస్యలు పరిష్కరించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐద్వా గ్రామ అధ్యక్షురాలిగా మాధవి, కార్యదర్శిగా మదనమ్మ, ప్రమీలమ్మ, శేషమ్మలను కమిటీలోకి తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మహిళల సమస్యలపై ప్రభుత్వం ఆరా తీయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడంతో వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, త్వరగా రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యులు జ్యోతి, మాధవి, అశ్విని, అమ్ములమ్మ, పుష్ప, వెంకటేశ్వరమ్మ, పద్మావతమ్మ, ప్రమీలమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



అలంపూర్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

అలంపూర్: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు విజయవంతం చేద్దామని స్వామి వివేకానంద యూత్ సొసైటీ మండల అధ్యక్షుడు రజనీబాబు విజ్ఞప్తి చేశారు. అలంపూర్ పట్టణంలోని స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు సోమవారం ప్రారంభించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అన్ని పాఠశాలలకు చెందిన 8,9,10వ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలకు ఈ నెల 12న స్వామి వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు, వివేకానంద యూత్‌సొసైటీ సభ్యులు కామాక్షి, రంగస్వామి, సంజీవ నాయుడు, పాండు, ముస్తఫా, శేఖర్, ప్రశాంత్, భరత్, వినోద్ ఉన్నారు.

రాజ్యాంగబద్ధ సంస్థలు నిర్వీర్యం



బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న నాయకులు

గద్వాల అర్బన్: దేశ ప్రజాస్వామ్యం బీజేపీతో ప్రమాదంలో పడిందని, 70ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన రాజ్యాంగ విధానాల ప్రతిపాదికన కాకుండా రాచరిక, నియంతృత్వ పోకడలతో సాగుతోందని మండిపడ్డారు. పార్లమెంట్ విలువలను, రాజ్యాంగ బద్ధ విధానాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందన్నారు. నాయకులు ఆశన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యరాజు, ప్రవీణ్, శాంతిరాజ్, కాశీం ఉన్నారు.

విజేతగా మంత్రాలయం జట్టు



బహుమతి అందుకుంటున్న మొదటి విజేతజట్టు

గట్టు: మండలంలోని మాచర్లలో లక్ష్మీచెన్నకేశవస్వామి జాతర సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర వాలీబాల్ టోర్నీ విజేతగా మంత్రాలయం జట్టు నిలిచింది. సోమవారం విజేతలకు బహుమతులు అందజేశారు. జాతర సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడుకు చెందిన జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఫైనల్‌లో మంత్రాలయం, కర్ణాటక జట్లు పోటీ పడగా మంత్రాలయం జట్టు విజయం సాధించడంతో దాత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమకూర్చిన రూ.40 వేలు మొదటి బహుమతిగా అందుకున్నారు. రెండో బహుమతి కర్ణాటక జట్టుకు మహబూబ్‌నగర్ వాలీబాల్ అసోసియేషన్ సమకూర్చిన రూ.20 వేలు అందించారు. మూడో బహుమతి దాత రాజుగౌడు సమకూర్చిన 15 వేలు అచ్చంపేట జట్టు దక్కించుకుంది. కార్యక్రమంలో సర్పంచు సిద్దిరామప్ప, ఆలీ, నడిగడ్డ యువత సభ్యులు పాల్గొన్నారు.

లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజు



అలంపూర్: తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అలంపూర్ జూనియర్ కళాశాల లెక్చరర్ రాజు ఎన్నికయ్యారు. తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నిక సోమవారం నిర్వహించారు. గద్వాల ప్రభుత్వ కళాశాలకు చెందిన నల్లన్నను ప్రధాన కార్యదర్శిగా, గద్వాల కో ఎడ్యుకేషన్ కళాశాలకు చెందిన శేఖర్‌ను ఉపాధ్యక్షుడిగా, ధరూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ రవిని కోశాధికారిగా, మహిళా కోశాధికారిగా తులసీ, గౌరవ సలహాదారుగా నరసింహులు, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసులు, సభ్యులుగా ఐజ జూనియర్ కళాశాలకు చెందిన నరేష్, చలపతిరెడ్డి, అలంపూర్ జూనియర్ కళాశాలకు చెందిన రఘువీర్, ధరూర్ జూనియర్ కళాశాల రాజేష్‌లను ఎన్నుకున్నారు.

శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివునికి ప్రత్యేక అభిషేకం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివునికి పూజలు చేశారు.

షీ టీం సేవలను వినియోగించుకోవాలి



మల్దకల్: విద్యార్థినులు షీ టీం సేవలు వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు నరేష్ విద్యార్థినులకు సూచించాడు. సోమవారం మండలంలోని అమరవాయి హైస్కూల్‌లో షీ టీం సభ్యులు లోకేశ్వరి, హనుమంతులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవరించాలన్నారు. మహిళల రక్షణ కోసమే షీ టీం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.